వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
VC NEWS
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ బుధవారం 22 జూలై 2026
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 14
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




వరుసగా రెండోరోజూ నష్టాల్లో సూచీలు




# ఢిల్లీలో ఉద్రిక్తత...

## రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నేతల ఆందోళన**

**ప్రియాంక గాంధీ, ఖర్గే సహా పలువురు నేతల నిర్బంధం**

**విద్యార్థులపై పోలీసుల చర్యకు నిరసన**



దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులపై పోలీసుల చర్యను నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక నివాసం సమీపంలో ఆందోళన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

న్యూఢిల్లీ, జూలై 21 రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్‌తోపాటు పలువురు ప్రతిపక్ష నాయకులను పోలీసులు నిర్బంధించారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. నీట్ సహా వివిధ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు, పరీక్షల నిర్వహణలో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనపై పోలీసులు లాఠీచార్జి చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసం సమీపానికి చేరుకున్న కాంగ్రెస్ నేతలు బైఠాయించి నిరసన తెలిపారు. ఆందోళన విరమించాలని పోలీసులు (మిగతా 2వ పేజీలో)



## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు**

వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు.



## రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు ఆగ్రహం

**గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని సెక్యూరిటీ సూచన**

**హైకోర్టులో హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం**

## ఆరోపణలు కాదు నిధులు తీసుకురండి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి పొన్నం సవాల్**



రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్‌రావుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీయ ప్రాధాన్యం కోసం ప్రజలను తప్పుదారి పట్టించేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

హైదరాబాద్, జూలై 21 మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణకు కేంద్రం నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కంటే తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కేంద్ర నిధులు సాధించేందుకు తన పదవిని వినియోగించాలని సూచించారు. రామ్‌చందర్‌రావు ఏ ఎన్నికైన సభలో సభ్యుడు కాకపోవడంతో తన అభిప్రాయాలను అధికారిక వేదికపై వ్యక్తం చేసే అవకాశం లేక, అసెంబ్లీ సమావేశాల ముందు రాజకీయ ప్రచారం కోసం అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని పొన్నం(మిగతా 2వ పేజీలో)

## ఎల్‌నినో కాదు.. కాంగ్రెస్ సృష్టించిన కరవు: హరీశ్‌రావు



హైదరాబాద్, జూలై 21 రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సంక్షోభం ప్రకృతి వైపరీత్యం వల్ల కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఏర్పడిందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ శాసనసభ ఉపనేత టి. హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, (మిగతా 2వ పేజీలో)

## వేముల వీరేశంకు మంత్రి హోదా...



2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన, నకిరేకల్ నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీల్లో ఒకదానితో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ నాయకత్వానికి నమ్మకంగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

## దేవాదుల పంపులు 24 గంటలు పనిచేస్తాయి



22 రిజర్వాయర్లను నింపుతాం: ఉత్తమ్ కుమార్ రెడ్డి

## నలుగురు రైతులు చనిపోయినా బాధ్యత లేదా..?

**గోడకూలి చనిపోయిన రైతులకు బీఆర్ఎస్ సాయం**

**ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షలు అందజేసిన కేటీఆర్**

**నయాపైసా సాయం చేయని కాంగ్రెస్ సర్కారు**

ప్రభుత్వ నిర్లక్ష్యం, కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న దుస్థితి వల్లే లక్షెట్టిపేటలో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ధాన్యం కొనేటోడు లేక, సంచులు ఇచ్చేటోడు లేక రైతులు ముప్పై, అరవై రోజుల పాటు కొనుగోలు కేంద్రాల వద్దే కాపలా కాయాల్సిన దుస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంచిర్యాల, జూలై 21: మంగళవారం ఆయన మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట సమీపంలోని అంకతిపల్లిలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. మే 6వ తేదీన కొనుగోలు కేంద్రం వద్ద తమ పంటను కాపాడుకునే క్రమంలో గోడ కూలి మృతి చెందిన తరువాయి 2 వ పేజీలో...



వేగుచుక్క

# ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

**కెకె కమిటీకి నివేదిక అందించిన కవిత**

హైదరాబాద్: ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి మంగళవారం ఆమె అందజేశారు. అనంతరం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి వద్ద ఆమె మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఈ సందర్భంగా ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆ కమిటీ చైర్మన్‌తో ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగితే తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి చైర్మన్‌గా కె. కేశవరావును నియమించింది.

# నలుగురు రైతులు చనిపోయినా బాధ్యత లేదా..?



ఆదిలాబాద్: ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెచ్చిన ధాన్యం 30 రోజులు, 60 రోజులైనా కొనేటోడు దిక్కు లేడు.. సంచులు ఇచ్చేటోడు దిక్కులేడు. ఈ దిక్కు దివానం లేని ప్రభుత్వంలో అన్నదాతకు దిక్కులేని పరిస్థితి వస్తే ఆ పంటను కాపాడుకునే ఆ కొనుగోలు కేంద్రం దగ్గరే కాపు కాసి ఉన్నప్పుడు గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పంట కొనకపోవడం వల్ల గోడ కూలి ప్రాణాలు కోల్పోయిన నలుగురు రైతుల కుటుంబాలకు కేటీఆర్ ఆర్థిక సాయం అందించారు. మే 6న లక్షెట్టిపేట మండలంలో పంటలు కాపాడుకునేందుకు వెళ్లి మృత్యువాత పడిన నలుగురు రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నలుగురు రైతులు చనిపోతే వారికి న్యాయం చేయాలని మా బీఆర్ఎస్ నాయకులు జీవన్ రెడ్డి, దివాకర్ రావు 8 గంటలు ధర్నా చేసినా.. దున్నపోతు మీద వాన పడ్డట్లు ప్రభుత్వం నుండి స్పందన రాలేదు. చివరికి ఏదో మొక్కుబడిగా ఒప్పుకున్నారు.. చూస్తాం.. చేస్తాం అని ఒప్పుకున్నరు.. కానీ ఈ రోజు వరకు దాదాపు 2 నెలలు గడిచిపోయినా స్పందన లేదు. కనీసం మానవత్వం అనే ఆలోచన కూడా లేదు. ఈ నలుగురు జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోయిన తర్వాత నాకు దివాకర్‌రావు, జీవన్ రెడ్డి కలిసి ఫోన్ చేశారు. అన్నా పార్టీ తరపున మనమైనా ఏమన్నా చెప్పాలే.. ఎందుకంటే రైతులు ఇలా ఇబ్బంది పడుతున్నారు.. వారికి అండగా నిలబడాలన్నారు.

# వరుసగా రెండోరోజూ నష్టాల్లో సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, చమురు ధరలు పెరగడం, విదేశీ మదుపర్లు విక్రయాలు జరపడం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. దీంతో సెన్సెక్స్ 238 పాయింట్లు కోల్పోగా.. సెన్సెక్స్ 50 పాయింట్ల మేర పతనమైంది. సెన్సెక్స్ 238.41 పాయింట్ల నష్టంతో 77,470.11 వద్ద ముగిసింది. నిఫ్టీ 50.80 పాయింట్లు పతనమై 24,187.70 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్30 సూచీలో బజాజ్÷నాన్స్, ఇండిగో, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ, రిలయన్స్, ఎస్‌బీఐ, టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. డాలరుతో పోలిస్తే రుపాయి విలువ 96.24 వద్ద ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 89.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,066 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు**

**ఉత్సవానికి హాజరైన సిఎం సతీమణి**



హైదరాబాద్: బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి కూతురుతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని కూడా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బ్జడెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మహిమగల

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర మీద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు ఆగ్రహం



హైదరాబాద్: హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు.కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నా యంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్న దని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇకడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ఉత్తర్వులను ధికరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీయమని ప్రశ్నించింది.

# కాళేశ్వరంపై ఇన్ని అబద్దాలా?



హైదరాబాద్: కాళేశ్వరం దగ్గర చిల్లర రాజకీయం చేయడంపై సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మరి దేవాదుల దగ్గర నీకు ఏం అడ్డమొచ్చిందని ప్రశ్నించారు. దేవాదుల విషయంలో నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీది ద్రోహమే అని మండిపడ్డారు. 2011లో మూడేళ్లు దేవాదులను మూలకు పడేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బొట్టును ఒడిసి పట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. మాట్లాడితే తిట్లు, ఒట్లు తప్ప ఏమీ లేదని మండిపడ్డారు. మొన్న రాములోరి మీద కూడా ఒట్టు పెట్టిండు అని తెలిపారు. ఒట్ల మీద ఉన్న శ్రద్ధ.. నీటి బొట్ల మీద పెట్టాలని హితవుపలికారు. లేదంటే చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. నీళు రాకున్నా.. కరెంటు లేకున్నా రేవంత్ రెడ్డిదే బాధ్యత అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. జూన్ 1 నుంచి నేటి వరకు సమ్మక్క బ్యారేజీ నుంచి 105 టీఎంసీల నీరు కిందకు పోయిందని తెలిపారు. నీళ్లన్నీ ఆంధ్రాకు తరలిపోయాయని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం 1.9 టీఎంసీలు మాత్రమే ఎత్తిందని చెప్పారు. నాలుగు రోజులకు ఒక టీఎంసీ ఎత్తవచ్చని.. 50 రోజులకు 12 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉందని తెలిపారు. కానీ కనీసం రెండు టీఎంసీలు కూడా ఎత్తలేదని విమర్శించారు. ఇది నేరపూరిత నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. నీ ప్రభుత్వానికి ఏం శిక్ష వేయాలో నువ్వే చెప్పు అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఇన్ని నీళు ఉంటే ఎత్తవా అని మండిపడ్డారు. ఇదేనా రైతులపై నీకు ఉన్న చిత్తశుద్ధి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న దేవాదులను నిర్వహించే సత్తా మీకు లేదా అని అడిగారు. మీ వైఫల్యం వల్ల వరంగల్ జిల్లా వ్యవసాయ సంక్షోభంలో మునిగిపోయిందని అన్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాలు ఆగమయ్యే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే అని ఆరోపించారు. 22 రిజర్వాయర్ల కెపాసిటీ 12 టీఎంసీలు అని.. ప్రతిరోజు పావు టీఎంసీ ఎత్తవచ్చని తెలిపారు. అంటే ఇప్పటికి 12 టీఎంసీలు ఎత్తిపోయవచ్చని పేర్కొన్నారు. మరెందుకు 22 రిజర్వాయర్లు నింపలేదని ప్రశ్నించారు. దేవాదుల నుంచి 105 టీఎంసీలు కిందకు తరలిపోయాయని తెలిపారు. ఈ రోజు కూడా దేవాదులలో 78 మీటర్ల ఎత్తులో నది ప్రవహిస్తున్నదని పేర్కొన్నారు. 73 మీటర్లు ఉంటే చాలు మోటార్లు నడుస్తాయని.. 78 మీటర్లు ఉన్నప్పటికీ మోటార్లు నడిపించడం లేదని చెప్పారు. ఎందుకు నీళ్లు ఎత్తిపోయడం లేదని, ఏమిటీ నిర్లక్ష్యమని ప్రశ్నించారు. అతి తక్కువ వర్షపాతం పడిన జిల్లా వరంగల్ జిల్లా అని హరీశ్‌రావు తెలిపారు. రెయిన్‌ఫాల్ తక్కువ ఉంటే సమ్మక్క బ్యారేజీ నుంచి నీళ్లు ఎత్తడం లేదని పేర్కొన్నారు. ఎందుకు నీళ్లను కిందకు జారవిడుస్తున్నారని ప్రశ్నించారు. మేం ప్రెస్‌మీట్ పెట్టగానే.. దేవాదులలో రెండు మోటార్లు స్టార్ట్ చేశారని తెలిపారు. మేం ప్రశ్నిస్తే తప్ప నీళ్లు ఎత్తిపోయారా అని నిలదీశారు. ప్రధాన ప్రతిపక్షంగా రైతుల పక్షాన బాధ్యతాయుత పోరాటం చేస్తున్నామని మండిపడ్డారు.

దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు స్టార్ట్ చేసి సాగునీటిని అందిస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన మాటలు నమ్మి రైతులు నారుమడులు పోసుకున్నారని తెలిపారు. ఇప్పుడేమో నీళ్లు ఎత్తడం లేదని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ మాత్రం నీళ్లు ఇవ్వమని చెబుతున్నాడని అన్నారు. మంత్రులది ఒక మాట.. కలెక్టర్‌ది ఒక మాట ఉంటుందా అని మండిపడ్డారు. ప్రపంచమంతా నీళ్లను కాపాడుకుంటే.. మీరు వృథా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాకాల ప్రాజెక్టు కింద 29వేల ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి అక్కడి రైతులు నాట్లు వేసుకున్నారని, రామప్ప కింద కూడా నాట్లు వేసుకున్నారని పేర్కొన్నారు. రామప్ప కింద 5500 ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. నిన్న పాకాల కింద తూములు మూసేశారని పేర్కొన్నారు. నమ్మి నాట్లు వేసుకున్న రైతుల పరిస్థితి ఏంటి అని నిలదీశారు. మంత్రులది ఒక మాట.. కలెక్టర్‌ది ఒక మాట ఉంటుందా అని హరీశ్‌రావు మండిపడ్డారు. రామప్ప కింద తూములు మూసేస్తే రైతుల పరిస్థితి ఏంటని నిలదీశారు. నీళ్లు ఎత్తకుండా కలెక్టర్ ఎందుకు తూములు మూసేయమని చెప్పాడని ప్రశ్నించారు. మంత్రులు చెప్పింది తప్పయితే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జమ్మూ కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో మేఘ విస్ఫోటం కారణంగా సంభవించిన ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా సరిహద్దు జిల్లాలైన పూంఛ్, రాజౌరీల్లో ఇప్పటికే 12 మంది మృతి చెందగా.. పలువురు గల్లంతయ్యారు. రోడ్లు, ఇళ్లుసహా పలు ప్రభుత్వ, ప్రైవేటు మౌలిక సదుపాయాలు చాలావరకు దెబ్బతిన్నాయి. దీంతో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోమవారం దిల్లీలో రాష్ట్ర హోదా కోసం తలపెట్టిన ఆందోళనను విరమించుకుని జమ్మూకు హుటాహుటిన బయల్దేరి వెళ్లారు. పూంఛ్ జిల్లాలోని సురన్‌కోట్ తెహసీల్ ప్రాంతంలో ఎక్కువ విధ్వంసం జరిగింది. ఇక్కడే అధికంగా 10 మరణాలు సంభవించాయి. 9 మృతదేహాలు లభ్యమైనప్పటికీ.. కనీసం 16 మృతి చెంది ఉండే అవకాశం ఉందని పూంఛ్ డిప్యూటీ కమిషనర్ అశోక్ కుమార్ శర్మ తెలిపారు.జమ్మూ కశ్మీర్‌లోని రియాస్ జిల్లాలో వర్షాలవల్ల మాతా వైష్ణోదేవి యాత్రను తాత్కాలికంగా నిలిపేశారు. సురన్‌కోట్ తెహసీల్ ప్రాంతంలో సంభవించిన మేఘ విస్ఫోటం మహమ్మద్ లతీఫ్ అనే ఒక వ్యక్తి జీవితంలో ఊహించనంత విషాదాన్ని నింపింది. భారీ వర్షం కారణంగా ఆయన తన వాహనాన్ని సురక్షిత ప్రాంతంలో పార్క్ చేయడానికి బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి.. ఆయనకు చెందిన మూడంతస్తుల భవనం మట్టి, బురదలో కూరుకుపోయింది. దీంతో అందులోని 8 మంది కుటుంబసభ్యులు మరణించారు. లతీఫ్‌తో పాటు అతని పెద్ద కుమారుడు మాత్రమే బతికి బట్టకట్టారు. ప్రమాదం సమయంలో లతీఫ్ కుమారుడు జమ్మూలో ఉన్నారు.

# పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ..




దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆ పార్టీ ఎంపీలు, ముఖ్య నేతలు మెరుపు ధర్నాకు దిగారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో చర్చించాలనే డిమాండ్లతో దాదాపు 3 గంటలకు పైగా ధర్నా కొనసాగింది. మరోవైపు, కాంగ్రెస్ ధర్నా చేసిన ప్రాంతాన్ని పోలీసులు ఖాళీ చేయించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీను అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, కర్ణాటక, కేరళ సీఎంలు డీకే శివకుమార్, సతీషన్‌తో పాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని బస్సుల్లో తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ స్వల్పంగా గాయడినట్లు సమాచారం. పోలీసులు అదుపులోకి తీసుకొని తరలించే క్రమంలో ఆయన ముక్కు నుంచి రక్తం కారుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.రాహుల్ గాంధీ, ప్రియాంకను పోలీసులు వేర్వేరు స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో వున్న ప్రియాంకా గాంధీ వాద్రాను కలిసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ అక్కడికి చేరుకున్నారు. తొలుత ఆమెను లోపలికి పంపేందుకు పోలీసులు నిరాకరించారు. ఆ తర్వాత కాసేపటికి లోపలికి పంపడంతో ప్రియాంకను ఆమె కలిశారు. ఇదిలా ఉండగా.. రాహుల్‌ను మోడల్ టౌన్‌లోని ఛత్రసాల్ స్టేడియానికి పోలీసులు తరలించినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు.అంతకుముందు కాంగ్రెస్ ధర్నా వద్దకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి, ప్రధాని కార్యాలయ బాధ్యతలు చూస్తున్న జితేంద్ర సింగ్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్.. రాహుల్‌తో చర్చలు జరిపారు.

# సన్న వడ్ల కుంభకోణం గతంలో జరిగిందేమో

హైదరాబాద్: ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా – సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదలలో ఎక్స్‌పర్ట్ అయితే.. హరీశ్ రావును మంత్రి పదవి నుంచి కేసీఆర్ ఎందుకు తొలగించారంటూ ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ముందు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావుకు సూచించారు. దేవాదులలో 7 పంపులు నడుస్తున్నాయని.. నేడు మరో రెండు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రూ.14 వందల కోట్ల సంగతి ఏమిటో ముందు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# దేవాదుల పంపులు ఇక 24 గంటలు పనిచేస్తాయి



హైదరాబాద్: దేవాదుల ఎత్తిపోతల పథకం కింద ఈ రాత్రి నుంచే 9 పంపింగ్ యూనిట్లు 24 గంటల పాటు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.


సచివాలయంలో తనను కలిసిన మీడియాతో ఆయన చిట్–చాట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల దేవాదుల ప్రాజెక్టుపై మంత్రుల బృందం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. గోదావరి నుంచి వీలైనంత ఎక్కువ నీటిని ఎత్తిపోసి, దేవాదుల పరిధిలోని 9 జిల్లాలకు చెందిన 22 రిజర్వాయర్లను నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు పంపులను గరిష్ట సామర్థ్యంతో నడపాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయ విమర్శలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. దేవాదుల ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేయడం మానేసి, కాళేశ్వరం ప్రాజెక్టులో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో మొదట రూపొందించిన షీట్ పైల్ ఫౌండేషన్ డిజైన్‌ను ఎందుకు మార్చి సెకెంట్ పైల్ ఫౌండేషన్ అమలు చేశారో హరీశ్ రావు వివరించాలని మంత్రి ప్రశ్నించారు. ఆ నిర్ణయం వల్లే ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు ఈ పరిస్థితికి చేరుకుందని అన్నారు. అలాగే, కాళేశ్వరం కాంట్రాక్టర్లు బీఆర్ఎస్‌కు రూ.1,400 కోట్లు చెల్లించారని ఎమ్మెల్సీ కే. కవిత చేసిన ఆరోపణలపై హరీశ్ రావు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. రైతులను తప్పుదోవ పట్టించడం మానేసి, ఆ ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులను వేగవంతం చేసి 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు.

÷–రాజెక్టు పూర్తయిన తర్వాత సుమారు 5.6 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తాగునీటి భద్రత కూడా గణనీయంగా మెరుగుపడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఖాకీ "బలగం"...








- సమాజానికి ఆదర్శంగా.. 2014 బ్యాచ్ ఎస్ఐలు.
- రక్త బంధం కంటే తమ స్నేహ బంధం గొప్పదని చాటుతున్నారు..
- మృతి చెందిన ఎస్ఐ కుటుంబానికి రూ.25 లక్షలు అందించిన సహచరులు.

"కాకి బలగం అనే సామెతను నిజం చేస్తూ... ఖాకీలు తమ సహచరుని కుటుంబానికి అండగా నిలబడి, నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. రక్త బంధం కంటే తమ స్నేహ బంధం గొప్పదని చాటుతున్నారు.. 2014 బ్యాచ్ కు చెందిన ఎస్ఐలు. తమ బ్యాచ్ మేట్ కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. క్యాన్సర్ తో పోరాడుతూ ఇటీవల మృతి చెందిన ఎస్ఐ వెంకటనారాయణ కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు."

**వేగుచుక్క న్యూస్:**

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన జి. వెంకటనారాయణ 2014లో సబ్ఇన్స్పెక్టర్గా ఎంపికై, కీసర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించారు. క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ ఈ ఏడాది మే 19న కన్నుమూశారు. ఆయన మరణంతో భార్య, ఇద్దరు కుమారులు, వృద్ధ తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల్లో పడటంతో 2014 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్–తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2014 బ్యాచ్ కు చెందిన 746 మంది ఎస్ ఐలు కలిసి రూ.25 లక్షలు సమీకరించారు. ఆదివారం బేతవోలు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మృతుడి ఇద్దరు కుమారులకు చెరో రూ.10 లక్షలు, వృద్ధ తల్లిదండ్రులకు రూ.5 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి 2014 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు టి. శ్రీధర్ అధ్యక్షత వహించగా, రెండు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది ఎస్ఐలు హాజరై వెంకటనారాయణ కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ తిరుపతి, ఎస్ఐలు శ్రీకాంత్ గౌడ్, సుధాకర్, అశోక్ రెడ్డి, రామకృష్ణ, కోటేష్, నరేష్, ప్రవీణ్ కుమార్, నవీన్, ఇరుగురవి, మహేందర్లాల్, దేవేందర్ తదితరులు పాల్గొన్నాడు. వృత్తి బంధానికి మానవత్వం జతచేస్తూ, సహోద్యోగి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన 2014 బ్యాచ్ ఎస్ఐల సేవాభావం పలువురి ప్రశంసలను అందుకుంది.

# ఉరుముతున్న యుద్ధమేఘాలు !

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచదేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం కూడా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్దాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా–ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు. ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్లు ఉన్నాయి. హర్మూజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్కే చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండ బోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు. శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్
మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా–ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా–ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు కూడా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం కూడా ఈ సుదీర్ఘ యుద్దానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు.
అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.

# పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తం

**పూర్తిస్థాయి యుద్ధం చేస్తున్నామన్న ఇరాన్**

టెహ్రాన్ అమెరికా–ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుతం కేవలం సైనిక పరంగానే కాకుండా ఆర్థిక రంగంలో కూడా తీవ్ర పోరాటం కొనసాగుతోందని, ప్రజల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వానికి అత్యంత కీలక బాధ్యతగా మారిందని ఆయన పేర్కొన్నారు. దేశం యుద్ధ పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజల దైనందిన జీవితం దెబ్బతినకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెజెష్కియన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ప్రజల జీవన ప్రమాణాలను కాపాడడం ప్రస్తుతం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్ వ్యాప్తంగా అమెరికా దాడులు చేస్తోందని, ఆ పరిణామాలను దేశ ప్రజలు అంగీకరించాలని కోరారు. టీవల కొద్ది రోజులుగా అమెరికా–ఇరాన్ మధ్య వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ చమురు సరఫరాపై కూడా ప్రభావం పడుతోంది. అయితే యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ, ఉద్రిక్తతలను తగ్గించేందుకు పలు దేశాలు దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. కానీ, ఇరు దేశాలు తమ తమ వైఖరిని మార్చుకోకపోవడంతో పరిస్థితి ఇంకా అనిశ్చితంగానే ఉంది.

# ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి.

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూలై 21**




ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.
ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై మంగళవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎలక్ట్రోరల్ ఓటరు జాబితాలో తప్పిదాలకు చోటు లేకుండా పారదర్శకంగా రూపొందించి, అర్హులైన ఓటర్లు అందరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఇప్పటికే ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ పత్రాలను ప్రతి ఓటరుకు అందజేసినందున, వాటిని పూరించి సకాలంలో ప్రతి ఓటరు బీ ఎల్ ఓ లకు తిరిగి ఇచ్చేలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 82 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేశామని, వచ్చే వారం నాటికి 90 శాతం పూర్తి చేస్తామని అన్నారు.
నిర్ణీత గడువులోగా 100 శాతం ఈ ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీఎల్ఓలు, బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువతను సమన్వయం చేసి డిజిటలైజేషన్ వేగవంతానికి కృషి చేస్తున్నామని సీఈఓ దృష్టికి తెచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వేముల వీరేశంకు మంత్రి హోదా...



**వేగుచుక్క న్యూస్:** నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు మంత్రి హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేముల వీరేశం తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా నకిరేకల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం 2018 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన, నకిరేకల్ నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీల్లో ఒకదానితో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ నాయకత్వానికి నమ్మకంగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన వేముల వీరేశంకు ఇప్పటికే ప్రభుత్వ విప్ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాజాగా మంత్రి హోదా కల్పించారు. దీంతో నకిరేకల్ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు.



# అమ్మ నగర్ బ్రిడ్జితో దూరభారం తగ్గుతుంది.

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

నూతన వంతెన నిర్మాణంతో నిజామాబాద్ రూరల్ – పట్టణం మధ్య దూరాభారం తగ్గుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని అమ్మ వెంచర్ సమీపంలో నిర్మించిన వంతెనను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నగరంలోని 4వ డివిజన్ నుంచి 22వ డివిజన్ లోకి వెళ్లేందుకు బ్రిడ్జి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానంగా విద్యాలయాలను, మార్కెట్ కు, ఇతర పనుల నిమిత్తం వచ్చే వారికి దూరభారం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మేయర్ ఉమారాణి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, స్థానిక కార్పొరేటర్ వైష్ణవి సుధా, నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "శ్రీవారాహి అమ్మవారి" నవరాత్రి ఉత్సవాలు.







**- అదిలాబాద్ జిల్లా నుండి తరలివచ్చిన భక్తులు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

స్థానిక అమ్మ వెంచర్లో నిర్మితమవుతున్న వారాహి అమ్మవారి నూతన ఆలయంలో... అమ్మవారి ఆషాడ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా ఏడవ రోజైన మంగళవారం అమ్మవారికి 56 రకాల మిఠాయిలతో నైవేద్యం సమర్పించి విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచాలజ్ఞానేందర్ తెలియపారు. ఉదయం నుండి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, అష్టోత్తర శతనామ పూజలు, ప్రత్యేక అలంకారాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు తెలిపారు. అలాగే సాయంత్రం అమ్మవారికి వైభవంగా పల్లకి సేవతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఈ సందర్భంగా అదిలాబాద్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తుల బృందం ఆలయానికి చేరుకొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. పూజల అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

# వందకోట్లు ఇచ్చినా మళ్లీ సోషల్ మీడియా జోలికి వెళ్లను

**రోజుకు వందకోట్లు ఇచ్చినా సరే, మళ్లీ సోషల్ మీడియా జోలికి మాత్రం వెళ్లను" అని ఐశ్వర్య లక్ష్మి స్పష్టం చేశారు. తన తాజా చిత్రం 'గట్టాకుస్తీ 2' గురించి మాట్లాడుతూ.. ఈ సినిమా మంచి విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు.**

హైదరాబాద్, జూలై 21

సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల ప్రాణం హాయిగా ఉందని కేరళ సోయగం ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. తాజా ఇంటర్వ్యూలో ఆమె తన చిత్రాల గురించి, అంతర్జాల వేదికల (సోషల్ మీడియా) గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. "ఒకప్పుడు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండేదాన్ని. కానీ నా ఫొటోలను మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన వ్యాఖ్యలు (కామెంట్లు) పెట్టి కొందరు నన్ను బాధపెట్టారు. వారి ప్రవర్తన వల్ల ప్రపంచమంతా నన్ను ద్వేషిస్తున్నట్లు అనిపించేది. ఇప్పుడు ఆ వేదికలకు దూరంగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉంటున్నాను. రోజుకు వందకోట్లు ఇచ్చినా సరే, మళ్లీ సోషల్ మీడియా జోలికి మాత్రం వెళ్లను" అని ఐశ్వర్య లక్ష్మి స్పష్టం చేశారు. తన తాజా చిత్రం 'గట్టాకుస్తీ 2' గురించి మాట్లాడుతూ.. ఈ సినిమా మంచి విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించే కథాంశం కావడం వల్లే ఇది తన మనసుకు ఎంతో దగ్గరైందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒక మహిళా ప్రధాన చిత్రంలో పోలీసు అధికారిణిగా నటిస్తున్న ఐశ్వర్య లక్ష్మి చేతిలో 'తీవియన్ పాట్రు', 'లవ్' అనే వెబ్ సిరీస్‌లు ఉన్నాయి. త్వరలోనే ఈ అందాలభామ తెలుగు ప్రేక్షకులను కూడా పలకరించనుందని చిత్ర పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి



# అల్లు అర్జున్ 'రాకా'లో సిరి హన్మంతు

**చిత్రబృందం ఆమె పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ఇంకా వెల్లడించలేదు. ఇప్పటికే ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తుండగా, మలయాళ నటి ఫెమినా జార్జ్, పంజాబీ నటి నైలా గ్రేవల్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నిపుణులతో భారీ బడ్జెట్‌లో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో పాటు హాలీవుడ్ స్థాయి యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి.**



హైదరాబాద్, జూలై 21

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా'పై సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సైన్స్ ఫిక్షన్, యాక్షన్ అంశాలతో అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రతి అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో తెలుగు నటి సిరి హన్మంతు కూడా కీలక పాత్రలో నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడైంది. ఇటీవల నిర్వహించిన ఓ సినీ కార్యక్రమంలో నిర్మాత ఎస్‌కేఎన్ ఈ విషయాన్ని ప్రకటించారు. దీంతో 'రాకా' చిత్రంలో సిరి హన్మంతు ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. చిత్రబృందం ఆమె పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ఇంకా వెల్లడించలేదు. ఇప్పటికే ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తుండగా, మలయాళ నటి ఫెమినా జార్జ్, పంజాబీ నటి నైలా గ్రేవల్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నిపుణులతో భారీ బడ్జెట్‌లో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో పాటు హాలీవుడ్ స్థాయి యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన సిరి హన్మంతు ఇటీవల 'సీతాపయనంలో' చిత్రంలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. త్వరలో విడుదల కానున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలోనూ ఆమె ప్రధాన పాత్రలో కనిపించనుంది. ఇప్పుడు అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోతో 'రాకా' వంటి ప్రతిష్ఠాత్మక చిత్రంలో అవకాశం దక్కడం ఆమె సినీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా భావిస్తున్నారు. ప్రస్తుతం 'రాకా' చిత్రీకరణ ముంబైలో శరవేగంగా సాగుతోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ సంస్థ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. సంగీత దర్శకుడు సాయి అభ్యాంకర్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రపంచవ్యాప్తంగా 2027 చివర్లో ఈ చిత్రాన్ని విడుదల చేయాలని నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అల్లు అర్జున్--అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రం కావడంతో దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఈ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'కమిటీ కుర్రోళ్ళు' జాతీయ అవార్డులపై భావోద్వేగానికి గురైన నిహారిక



హైదరాబాద్, జూలై 21

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా రూపొందిన 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం ప్రతిష్ఠాత్మక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో రెండు అవార్డులు గెలుచుకోవడంతో చిత్రబృందం ఆనందంలో మునిగిపోయింది. గ్రామీణ నేపథ్యంతో, కొత్త నటీనటులతో తెరకెక్కిన ఈ చిత్రం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సక్సెస్ మీట్‌లో నిర్మాత నిహారిక కొణిదెల, దర్శకుడు యదు వంశీ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నిహారిక కొణిదెల తమ కుటుంబానికి జాతీయ అవార్డులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సరిగ్గా 36 ఏళ్ల క్రితం తన తండ్రి నాగబాబు నిర్మాతగా నిర్మించిన తొలి చిత్రం 'రుద్రవీణ' మూడు జాతీయ అవార్డులు అందుకుందని, ఇప్పుడు తాను పూర్తి బాధ్యతతో నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' కూడా రెండు జాతీయ అవార్డులు గెలుచుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. తమ కుటుంబ సినీ ప్రయాణంలో ఇది మరో మధురమైన ఘట్టమని పేర్కొన్నారు. జాతీయ అవార్డు లక్ష్యంగా ఈ సినిమాను నిర్మించలేదని, దర్శకుడు యదు వంశీ చెప్పిన కథ విన్న తర్వాత మాత్రం ఈ సినిమాకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలనే బలమైన నమ్మకం కలిగిందని నిహారిక వెల్లడించారు. ఇప్పుడు ఆ ఆశ నిజం కావడం ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ విజయంపై మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారని, ఆయన ప్రశంసలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని తెలిపారు. దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ, ఈ కథపై మొదటి నుంచే పూర్తి విశ్వాసం ఉందని, సినిమా చిత్రీకరణ ప్రారంభమైనప్పుడే జాతీయ అవార్డు సాధించే సత్తా దీనికి ఉందని భావించానన్నారు. ఇప్పుడు ఆ నమ్మకం నిజమవడం జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిందని చెప్పారు.

# సెప్టెంబరులో బిగ్‌బాస్ కొత్త సీజన్ల సందడి

## ఆరు భాషల్లో ఒకేసారి ప్రారంభం

ముంబై, జూలై 21

రియాలిటీ షోల అభిమానులకు జియోస్టార్ సంస్థ శుభవార్త అందించింది. దేశవ్యాప్తంగా అత్యధిక ప్రేక్షకాదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్‌బాస్' కొత్త సీజన్లు సెప్టెంబరు నెల నుంచి ప్రారంభం కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో ఒకేసారి కొత్త సీజన్లు ప్రారంభం కానుండటంతో ఈసారి బిగ్‌బాస్ వినోదం మరింత వైభవంగా ఉండనుంది. ఒకే సమయంలో ఆరు ప్రధాన భారతీయ భాషల్లో షో ప్రారంభం కావడం బిగ్‌బాస్ చరిత్రలోనే అతిపెద్ద మైలురాయిగా భావిస్తున్నారు. ఈసారి కూడా ప్రతి భాషలో ప్రముఖ సెలబ్రిటీలు హోస్టులుగా ప్రేక్షకులను అలరించనున్నారు. హిందీ బిగ్‌బాస్‌కు బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ హోస్ట్‌గా కొనసాగుతుండగా, తెలుగు వెర్షన్‌కు కింగ్ నాగార్జున మరోసారి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. కన్నడలో కిచ్చా సుదీప్, మలయాళంలో మోహన్‌లాల్ తమ ప్రత్యేక శైలిలో షోను ముందుకు నడిపించనున్నారు. తమిళ బిగ్‌బాస్‌కు విజయ్ సేతుపతి హోస్ట్‌గా కొనసాగుతుండగా, బెంగాలీ వెర్షన్‌కు భారత మాజీ క్రికెట్ కెప్టెన్ సౌరవ్ గంగూలీ వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. ఈ స్టార్ హోస్టుల లైనప్‌తో అన్ని భాషల బిగ్‌బాస్ సీజన్లపై భారీ అంచనాలు నెలకొన్నాయి. గత రెండు దశాబ్దాలుగా బిగ్‌బాస్ ప్రతి సీజన్‌తో ప్రేక్షకాదరణను మరింత పెంచుకుంటూ వస్తోందని జియోస్టార్ ప్రతినిధులు తెలిపారు. వినోదంతో పాటు సామాజిక చర్చలకు వేదికగా నిలుస్తూ ఈ షో భారతీయ టెలివిజన్ రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. అనేక మంది కొత్త ప్రతిభావంతులను ప్రేక్షకులకు పరిచయం చేయడంతో పాటు బ్రాండ్‌లకు విస్తృత ప్రచార వేదికగా బిగ్‌బాస్ నిలిచిందని వివరించారు. బిగ్‌బాస్ సాధించిన విజయాలు, సాంస్కృతిక ప్రభావం, ప్రేక్షకాదరణను ప్రతిబింబించేలా 'ఇండియాస్ బిగ్ రియాలిటీ' పేరుతో ప్రత్యేక కాఫీ టేబుల్ పుస్తకాన్ని జియోస్టార్ ఆవిష్కరించింది.




# వరుస భారీ చిత్రాలతో దూసుకెళ్తున్న మమితా బైజు



తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో అగ్ర హీరోల సరసన అవకాశాలు దక్కించుకుంటూ తక్కువ కాలంలోనే అత్యంత డిమాండ్ ఉన్న కథానాయికగా ఎదిగింది. వరుసగా విడుదలకు సిద్ధమవుతున్న ఆమె చిత్రాలు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తమిళ నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కథానాయకుడిగా నటించిన ప్రతిష్ఠాత్మక చిత్రం 'జననాయగన్'లో మమితా బైజు కీలక పాత్ర పోషించింది. విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్న చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జులై 23న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటుందనే విశ్వాసాన్ని చిత్రబృందం వ్యక్తం చేస్తోంది. ఇక తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలోనూ మమితా కథానాయికగా నటిస్తోంది. సూర్య హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో కుటుంబ భావోద్వేగాలు, ప్రేమకథ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఆగస్టు 14న విడుదల కానున్నట్లు సమాచారం.